**ఫారం –సి**

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం**

**రెవిన్యూ శాఖ**

**కలెక్టర్, వరంగల్ (రూరల్) వారి ప్రకటన**

**భూసేకరణ పునరుపాది పునరావాస కల్పన పారదర్శకత మరియు హేతుబద్ధ మైన పరిహారన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం-2016 (చట్టం నెం.21/2017) ద్వార సవరించ బడిన భూసేకరణ పునరుపాది పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11 (1) ప్రకారము మరియు 10 A మినహాయింపు అనుసరించి)**

**(రూల్ 6/12 చూడుము )**

కలెక్టర్ ఫైల్ నెం.G/2005/2017. తేది: 24-01-2018

ఈ దిగువ నిర్దిష్టపరిచిన వరంగల్ ( రూరల్ ) జిల్లా దుగ్గొండి మండలం, **మల్లంపల్లి** గ్రామ శివారులోని విస్తీర్ణం ఎ.1-04 గుం. గల భూమి ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా **రంగయ్య మరియు ఎర్రయ్య చెరువు కుడి ప్రధాన కాల్వ కి.మీ.12.300 నుండి కి.మీ. 12.350 వరకు** త్రవ్వకము నిమిత్తం ఈ దిగివ చూపిన పట్టాభూములు అవసరమైయున్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము/ జిల్లా కలెక్టర్ వరంగల్ (రూరల్) గారు భావించినందున భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరాస్రయ హక్కు, పునరావాస చట్టం 2013 మరియు సవరణ చట్టం 2016 లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

ఇట్టి ప్రజాప్రయోజనార్ధం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సవరణ చట్టం 2016 (చట్టం నం. 21/2017) ద్వార జారి చేయబడిన భూసేకరణ ద్వార పునరావాస మరియు పునరుపాది కల్పనకు మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 10-ఎ చట్టం పరిధిలో ఉన్నందున చాప్టర్-2 లోని సామాజిక ప్రభావం అద్యయన నివేదిక మరియు చాప్టర్-3 ప్రకారం ఆహార భద్రత పరిరక్షణ మినహాయింపు ఉన్నందున ప్రభుత్వం ద్వార జి.ఓ.నం.12౦, రెవెన్యు (జె.ఎ. మరియు ఎల్.ఎ.) డిపార్టుమెంటు, తేది: 30-06-2017 నందు ప్రకటించిన ప్రకారం ఈ దిగువ పేర్కొనిన భూములకై ప్రకటన జారీ చేయనైనది.

**గ్రామము: మల్లంపల్లి మండలము:దుగ్గొండి జిల్లా: వరంగల్ (రూరల్) (కి.మీ. 12.300 నుండి 12.350)**

| క్ర. సం | సర్వే నెం. | యాజమాన్యపు హక్కు | భూమి రకం | సబ్ డివిజన్ విస్తీర్ణం య. గుం | భూమి యజమాని / పట్టాదారు & అనుభవదారు | హద్దులు | | | | చెట్లు /కట్టడములు/ బోర్లు /బావులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం సర్వేనెం | దక్షిణం సర్వేనెం | తూర్పు సర్వేనెం | పడమర సర్వేనెం | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 213/2 | పట్టా | మెట్ట | 0.06 | రాయబరపు వెంకటయ్య తండ్రి.వెంకట రాములు. | 94 | 214 | 215 | 212 | లేవు |
| 2 | 213/2 | పట్టా | మెట్ట | 0.03 ½ | చొప్పరి సూరమ్మ, భర్త.పాపయ్య. | 94 | 214 | 215 | 212 | లేవు |
| 3 | 215/1 | పట్టా | మెట్ట | 0.13 | చొప్పరి సూరమ్మ, భర్త.పాపయ్య. | 210 | 213 | 211 | 216 | 3- చింత చెట్లు 1-జామ చెట్లు |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | 2. బావులు |
| 4 | 215/1 | పట్టా | మెట్ట | 0.19 | ఎద్దు కుమారస్వామి తండ్రి.సమ్మయ్య. | 210 | 213 | 211 | 216 | లేవు |
| 5 | 217 | పట్టా | మెట్ట | 0.02 ½ | రోడ్డు | 215 | 323 | 216 | 323 | లేవు |
| | **మొత్తం విస్తీర్ణం** | | | **1.04** | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ, పునరుపాది, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం - 2013 మరియు తెలంగాణ ప్రభుత్వం చే సవరించబడిన భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2016 (తెలంగాణ సవరణ చట్టం సెక్షన్) నెం.21/2017) సెక్షన్ 11 (1) అనుసరించి సంబంధిత వ్యక్తులందరికీ తెలియజేయు నిమిత్తం జారి చేయనైనది.

ఇట్టి భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, వరంగల్ (రూరల్) మరియు భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజనల్ అధికారి, నర్సంపేట గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖి చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, వరంగల్ (రూరల్) గారు మరియు భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజనల్ అధికారి, నర్సంపేట గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే / భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్ వరంగల్ (రూరల్) గారి అనుమతి లేకుండా ప్రకటన జారీచేసిన తేది నుండి అ ప్రకటనలో పేర్కొన్న భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబందిత భూ యజమానులకు ఏవైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని 15 విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్, వరంగల్ (రూరల్) లేదా భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, నర్సంపేట గారికి ఇట్టి ప్రకటన జారి చేసిన (60) రోజుల లోపల వారు తమ అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియజేయవలసి ఉన్నది.

| | | |
|---|---|---|
| సం/- | సం/- | సం/- |
| **భూసేకరణ అధికారి, మరియు** | **సంయుక్త కలెక్టర్** | |
| **జిల్లా కలెక్టర్** | | |
| **రెవెన్యూ డివిజనల్ అధికారి, నర్సంపేట** | **వరంగల్ (రూరల్)** | **వరంగల్ (రూరల్)** |
| **వరంగల్ రూరల్ జిల్లా.** | | |